జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేశ్ ఉత్తమ అవార్డు

జీడిమెట్ల, జనవరి 24:గత మూడు రోజులుగా సైబరాబాద్‌లో జరుగుతున్న స్పోర్ట్స్ అండ్ డ్యూటీ మీట్‌లో జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేశ్‌కు ఉత్తమ అవార్డు లభించింది. ఈ సందర్భంగా ఫింగర్‌ప్రింట్స్, హ్యాండ్లింగ్ లిఫ్టింగ్ ప్యాకింగ్, మెడికల్ లీగల్ ఈ మూడు విభాగాల్లో గోల్డ్ మెడల్ సాధించారు. శుక్రవారం సైబరాబాద్ సీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి సమక్షంలో తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ చేతులమీదుగా మెడల్స్ అందుకున్నారు.

అక్రమ వాటర్ ప్లాంట్‌లను సీజ్ చేయాలి

కార్పొరేటర్ సత్యనారాయణ

ప్లాంట్‌పై కార్పొరేటర్, అధికారులకు ఫిర్యాదు చేస్తున్న కాలనీ వాసులు

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 24: కూకట్‌పల్లిలోని పలు ప్రాంతాల్లో అక్రమంగా నిర్వహిస్తున్న వాటర్ ప్లాంట్‌లను సీజ్ చేయాలని కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ కోరారు. డివిజన్ పరిధిలోని సాయిబాబా కాలనీ, మైత్రినగర్, విజ్ఞాన్‌పురి కాలనీ, ప్రకాష్‌నగర్ పరిసర ప్రాంతాల్లో అక్రమంగా వాటర్ ప్లాంట్‌లను ఏర్పాటు చేయడంతో భూగర్భ జలాలు తగ్గి ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆయా కాలనీల ప్రజల కార్పొరేటర్‌కు ఫిర్యాదు చేశారు. కాగా శుక్రవారం కూకట్‌పల్లి మండల గిర్దావార్ ఆగస్త్యన్, జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ టీపీఎస్ సోమేష్‌లతో కలిసి కార్పొరేటర్ సత్యనారాయణ సాయిబాబా కాలనీలో అక్రమంగా కొనసాగుతున్న వాటర్ ప్లాంట్‌లను పరిశీలించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ... ఆయా కాలనీలో అక్రమంగా బోర్లువేసి, వాటర్ ప్లాంట్‌లను ఏర్పాటు చేసి, నీళ్లతో వ్యాపారం చేస్తున్నారని, దీనివల్ల ప్రజలకు ఇబ్బంది కలుగుతుందన్నారు. అధికారులు అక్రమ వాటర్ ప్లాంట్‌లపై దృష్టిసారించి, చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. నేతలు శంకర్, చంద్రశేఖర్, ప్రదీప్, రమణరెడ్డి, మహిళలు, బీఆర్ఎస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

నాణ్యతతో రోడ్ల నిర్మాణం

హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని సమతానగర్ కాలనీలో రూ.22 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ రావు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానికుల విన్నపం మేరకు రహదారి నిర్మాణాన్ని చేపడుతున్నట్లు, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. కాలనీలలో రహదారులు, తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతతో పని చేస్తున్నట్లు కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు తెలిపారు. ఆదర్శవంతమైన కాలనీలను రూపుదిద్దటంలో ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ సిబ్బంది, కాలనీ వాసులు పాల్గొన్నారు. *– మియాపూర్, జనవరి 24*

కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 24 : కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో శుక్రవారం కూరగాయల ధరలు కింది విధంగా ఉన్నాయి.(కేజీ–రూపాయలలో....) టమాట 13, వంకాయ 23, బెండకాయ 50, పచ్చిమిర్చి 45, బజ్జి మిర్చి 28, కాకరకాయ 38, బీరకాయ 35, క్యాబేజి 13, ఫ్రెంచ్ బీన్స్ 40, క్యారెట్ 23, కాలీఫ్లవర్ 30, దొండ 45, చిక్కుడు 45, గోరుచిక్కుడు 28, బీట్‌రూట్ 21, క్యాప్సికం 35, ఆలుగడ్డ 25, కీరా 23, దోసకాయ 18, సొరకాయ 20, పొట్లకాయ (1) 23, కందగడ్డ 65, ఉల్లిపొరక 40, ఉల్లిగడ్డ 39, చింతకాయ –, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటికాయ(1) 8 నుంచి 9, చామగడ్డ 40, ముళ్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 28, గుమ్మడికాయ 15, నిమ్మకాయలు(12) 30 నుంచి 40, మునగకాయ(1) 10 నుంచి 12, పచ్చి బఠాని 40, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు (200గ్రా.) 40, ఎండుమిర్చి 200, అల్లం 80, వెల్లుల్లి 340, చింతపండు 140, కరివేపాకు 80గా ఉన్నాయి. ఈ ధరలు నేటి ఉదయం 9.30 గంటల వరకు రైతుబజార్‌లో అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

గందరగోళంగా వార్డు సభల నిర్వహణ

ఎమ్మెల్యే వివేకానంద్

వార్డు సభలో ప్రభుత్వ తీరును ప్రశ్నిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

దుండిగల్, జనవరి 24: ప్రభుత్వ అనుభవ రాహిత్యంగా తెలంగాణ రాష్ట్రంలో గ్రామ, వార్డు సభల నిర్వహణ గందరగోళంగా మారడంతోప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం నిజాంపేట్‌మున్సిపల్ కార్పొరేషన్, రాజీవ్ గృహకల్పలో జరిగిన ప్రజాపాలన వార్డు సభ నిర్వహణను ఎమ్మెల్యే వివేకానంద పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల కోసం వార్డు సభల ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్న ప్రభుత్వం ఇంకెన్నిసార్లు దరఖాస్తులు తీసుకుంటుందని, ప్రజలు ఇంకెన్నిసార్లు దరఖాస్తులు చేసుకోవాలని ప్రశ్నించారు. గత ఆరు నెలలుగా రేషన్ కార్డులను రేపిస్తాం, మాపిస్తాం అంటూ కాలయాపన చేసిన ప్రభుత్వం ఇప్పుడు వార్డు సభల ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తే గతంలో చేసిన సర్వేల ద్వారా తీసుకున్న సమాచారం, దరఖాస్తులు ఎందు కో సమన్నారు. సంక్షేమ పథకాల కోసం ప్రజలు ఇంకెన్ని సార్లు దరఖాస్తు చేసుకోవాలో తెలుపాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. జనవరి 26న అర్హుల జాబితా ప్రకటిస్తామంటున్న ప్రభుత్వం.. దరఖాస్తులను తీసుకుంటూ ఇంకా అర్హుల జాబితాను తయారు చేయకుండా ప్రజలను అయోమయానికి గురిచేస్తుందన్నారు. వందరోజుల్లో 6 గ్యారెంటీలు అమలు చేస్తామన్న ప్రభుత్వం ప్రజలకు ఎంతో మేలు చేసే కేసీఆర్ కిట్ వంటి ఎన్నో సంక్షేమ పథకాలను బంద్ చేశారని ప్రజలు బాధపడుతున్నారన్నారు. జనవరి 26 నుంచి ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

నిరంతర అభివృద్ధితోనే నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధి

ఎమ్మెల్యే వివేకానంద్

నిజాంపేట్ పాలకవర్గం సభ్యులతో ఎమ్మెల్యే వివేకానంద్

దుండిగల్, జనవరి 24: నిరంతర అభివృద్ధితోనే నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. శుక్రవారం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్‌లలోరూ.2.05 కోట్ల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు, భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కోట్లాది రూపాయల నిధులతో నిజాంపేట్ కార్పొరేషన్‌తో పాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను సర్వతోముఖాభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో కూడా మరిన్ని నిధులు వెచ్చించి నిజంపేట్ కార్పొరేషన్‌ను మరింత అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు ఎం.సుజాత, బాలాజీ నాయక్, పైడి మాధవి, లక్ష్మీకుమారి, రాఘవేంద్రరావు, గాజుల సుజాత, రవి కిరణ్, కోఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతి సతీశ్, నాయకులు మంజునాథ్, సాంబశివారెడ్డి, శ్రీకర్‌గుప్తా, ప్రవీణ్ కుమార్‌రెడ్డి, అజయ్‌చౌదరి, దూసకంటి వెంకటేశ్, ఖాన్‌సాబ్, నబీ, ఎండీ.సలీం, స్వామి, దశరథ్, భిక్షపతి, ముత్యాలు, బైండ్ల నగేశ్, యాదగిరిగౌడ్, జశ్వంత్, జలగం చంద్రయ్య, నాగ శ్రీనివాస్, మోహబూబ్, అర్పిత, ప్రకాశ్, స్వర్ణకుమారి, కృష్ణమంజరి, శిల్ప తదితరులు పాల్గొన్నారు.

ఆఖరి సర్వసభ్య సమావేశం

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కార్పొరేటర్ పాలకవర్గం ఆఖరి సాధారణ సర్వసభ్య సమావేశం శుక్రవారం మేయర్ కోలన్ నీలాగోపాల్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కమిషనర్ సాబేర్ అలితో పాటు కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ పరిధిలోని 33 డివిజన్‌లలో నిర్మించిన అభివృద్ధి పనులు, కావల్సిన మౌలిక సదుపాయాలు, వసతులు, వాటి బడ్జెట్ కేటాయింపులు, పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులు, వాటి పూర్తి అదేవిధంగా నెలకొన్న పలు సమస్యలు వాటి పరిష్కారం వంటి పలు కీలక అంశాలపై సమావేశం నిర్వహించారు. మేయర్ అనంతరం కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులను మేయర్ సత్కరించగా, మేయర్‌ను పాలక వర్గం సభ్యులు సత్కరించారు. ఈ సమావేశంలో వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హౌసింగ్ బోర్డు స్థలాల వేలాన్ని అడ్డుకుంటామన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

బీఆర్ఎస్ నేతల అరెస్టు

కూకట్‌పల్లిలోని క్యాంప్ ఆఫీస్‌లో ఎమ్మెల్యే కృష్ణారావును హౌజ్ అరెస్ట్ చేసిన పోలీసులు

కేపీహెచ్‌బీ కాలనీలో గృహ నిర్బంధంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు

కూకట్‌పల్లిలో పోలీసుల అదుపులో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 24: కేపీహెచ్‌బీ కాలనీలోని హౌసింగ్‌బోర్డు ఖాళీ స్థలాలు విక్రయించిందేకు చేపట్టిన వేలం పాటను అడ్డుకునేందుకు యత్నించిన బీఆర్ఎస్ పార్టీ నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. శుక్రవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతోపాటు కేపీహెచ్‌బీ కాలనీ కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు, బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ పగుడాల శిరీషాబాబురావు, కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణలు, బీఆర్ఎస్ పార్టీ నేతలను గృహ నిర్బంధం చేశారు. కేపీహెచ్‌బీ కాలనీలో వేలంపాటకు వ్యతిరేకంగా నిర్వహించిన ర్యాలీని పోలీసులు అడ్డుకుని బీఆర్ఎస్ పార్టీ నేతలను పోలీస్ స్టేషన్‌ను తరలించారు. ప్రజాపాలన పేరుతో అధికారంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాస్తుందని, శాంతియుతంగా పోరాటాలు చేస్తే అరెస్ట్‌లు చేయడం బాధాకరమన్నారు. హౌసింగ్‌బోర్డు అధికారులు నిజాలు చెప్పకుండా ప్రజలను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

– మియాపూర్: హౌసింగ్ బోర్డు స్థలాల విక్రయాన్ని అడ్డుకుంటామని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రకటించిన నేపథ్యంలో ఆందోళనలో పాల్గొనకుండా వివేకానందనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావును కూకట్‌పల్లి పోలీసులు శుక్రవారం ఉదయం హౌస్ అరెస్ట్ చేశారు. పోలీసులు ఇంటికి చేరుకుని రంగారావును గృహ నిర్బంధంలో ఉంచారు.

– కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును పోలీసులు గృహ నిర్బంధంలో పెట్టడాన్ని నిరసిస్తూ మియాపూర్ డివిజన్ బీఆర్ఎస్ నేతలు ఎమ్మెల్యేకు సంఘీభావం తెలిపారు. శుక్రవారం ఎమ్మెల్యే నివాసానికి పెద్ద సంఖ్యలో వెళ్లిన బీఆర్ఎస్ నేతలు ఆయన్ను కలిసి తమ సంపూర్ణ మద్దతు తెలిపారు.

బాలానగర్: కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావుగారి పిలుపు మేరకు నిరసన కార్యక్రమాలు చేపట్టకుండా నిరోధించేందుకు కార్పొరేటర్లను పోలీసులు హౌస్ అరెస్ట్‌లు చేశారు. శుక్రవారం ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్‌ను ఫతేనగర్‌లోని ఆయన నివాసం వద్ద బయటకు వెళ్లనీయకుండా అరెస్ట్ చేశారు. అదేవిధంగా బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డిని వినాయక్‌నగర్‌లోని ఆయన కార్యాలయం వద్ద పార్టీ శ్రేణులతో కలిసి ఉండగా ఆయనను హౌస్ అరెస్ట్ చేశారు. ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ మల్లికార్జునకాలనీలో కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ పార్టీ శ్రేణులతో కలిసి ఉండగా నిరసన కార్యక్రమాలు చేపట్టకుండ అతడిని హౌస్ అరెస్ట్ చేశారు.

– అల్లాపూర్:హౌజింగ్ బోర్డు స్థలాల వేలం పాటలో ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును నిరసిస్తూ కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు శాంతియుతంగా కార్పొరేటర్లు నిరసన తెలపాలని పిలుపునిచ్చారు. అల్లాపూర్ కార్పొరేటర్ సబీహాబేగం దంపతులను పోలీసులు హౌజ్ అరెస్టు చేశారు.

– హౌజింగ్ బోర్డు స్థలాల వేలం పాటను అడ్డుకునేందుకు యత్నించిన కేపీహెచ్‌బీ జనసేన నాయకులను పోలీసులు అరెస్టు చేసి అల్లాపూర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. జనసేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శంకర్‌గౌడ్ అల్లాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఉన్న జనసేన కార్యకర్తలను పరామర్శించారు.

మూసాపేట: కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు చేప్పటిన నిరసన కార్యక్రమానికి మద్దతు తెలిపిన కూకట్‌పల్లి నియోజకర్గం కార్పొరేటర్లను శుక్రవారం పోలీసులు ఎక్కడిక్కడ గృహనిర్బంధం చేశారు. మూసాపేట మాజీ కార్పొరేటర్ తూముశ్రావణ్‌కమార్‌ను పోలీసులు హౌజ్ అరెస్టు చేశారు.

మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావును గృహనిర్బంధంలో ఉంచిన పోలీసులు

ఫతేనగర్‌లో కార్పొరేటర్ సతీశ్‌గౌడ్‌ను హౌస్ అరెస్ట్ చేసిన సనత్‌నగర్ పోలీసులు

బాలానగర్‌లో కార్పొరేటర్ రవీందర్‌రెడ్డిని హౌస్ అరెస్ట్ చేసిన బాలానగర్ పోలీసులు

ఓల్డ్‌బోయిన్‌పల్లిలో కార్పొరేటర్ నర్సింహయాదవ్‌ను హౌస్ అరెస్ట్ చేసిన బోయిన్‌పల్లి పోలీసులు

అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహాబేగం దంపతులను హౌజ్ అరెస్టు చేసిన పోలీసులు

ఇండ్ల విచారణలో అవకతవకలకు పాల్పడితే చర్యలు

మియాపూర్, జనవరి 24: ఇందిరమ్మ ఇండ్ల విచారణలో క్షేత్రస్థాయి సిబ్బంది ఎటువంటి అవకతవకలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని చందానగర్ సర్కిల్ ఉప కమిషనర్ మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. విచారణను అత్యంత పారదర్శకంగా చేపట్టి అర్హుల నమోదును నివేదించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లపై సూపర్‌వైజర్లు, సర్వేయర్లతో డీసీ మోహన్‌రెడ్డి శుక్రవారం సాయంత్రం సర్కిల్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీ మాట్లాడుతూ.. సర్కిల్ వ్యాప్తంగా ఇంకా 7 వేల వరకు దరఖాస్తులపై క్షేత్రస్థాయి విచారణ పూర్తి చేయాల్సి ఉన్నందున సిబ్బంది వేగం పెంచాలని సూచించారు. జాబితా ఆధారంగా దరఖాస్తుదారుల నివాసాల వద్దకే వెళ్లి అర్హతను విచారించి యాప్‌లో నివేదించాలని ఆదేశించారు. అర్హత లేకుండా ఏ ఒక్కరికీ లబ్ధి చేకూర్చేలా తప్పు వివరాలను నమోదు చేయవద్దని, విచారణపై ప్రత్యేక తనిఖీలు సైతం ఉంటాయని డీసీ పేర్కొన్నారు. ఈనెల 30లోగా క్షేత్రస్థాయి విచారణను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విచారణ సిబ్బందితో సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న డీసీ మోహన్‌రెడ్డి

కెనెడీ పాఠశాలలో..

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలు

కూకట్‌పల్లిలోని కెనెడీ హై ది మాగ్నెట్ పాఠశాలలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలు ఆకట్టుకున్నారు. శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలను ప్రిన్సిపాల్ సరిత ప్రారంభించి, ఆయా విద్యార్థులు రూపొందించిన ప్రదర్శనలను తిలకించారు. ఆమె మాట్లాడుతూ.. పాఠశాల స్థాయి లో విద్యార్థులలో దాగిఉన్న శాస్త్రీయ ప్రతిభను వెలికితీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించడం జరగుతుందన్నారు. ప్రతియేటా రెండురోజులపాటు ఈ ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. విద్యార్థులు అంతర్గత ప్రతిభ, సృజనాత్మకతను జోడించి రూపొందించిన ప్రదర్శలు బాగున్నాయన్నారు. పలు అంశలపై విభిన్నంగా ప్రాజెక్ట్‌లను రూపొందించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. *– కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 24*

బీఆర్ఎస్ నేతను పరామర్శించిన ఎమ్మెల్యే

కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధి బాలానగర్ డివిజన్ ఇందిరానగర్‌కు చెందిన బీఆర్ఎస్ నేత రాజ్‌కుమార్ తండ్రి దుర్గయ్య అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఇందిరానగర్‌కు వెళ్లి రాజ్‌కుమార్ కుటుంబసభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. దుర్గయ్య మృతి చెందడం ఆయన కుటుంబ సభ్యులకు తీరని లోటు అన్నారు. *– బాలానగర్, జనవరి 24*

పద్మారావును పరామర్శించిన ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు



పద్మారావును పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు తదితరులు

దుండిగల్, జనవరి 24: ఉత్తరాఖండ్ పర్యటనలో అస్వస్థతతకు గురైన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మారావును సికింద్రాబాద్‌లోని ఆయన నివాసంలో శుక్రవారం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంభీపూర్‌రాజు కలిసి పరామర్శించారు. ఈసందర్భంగా శంభీపూర్‌రాజు, పద్మారావు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పద్మారావును పరామర్శించిన వారిలో టీఎస్ఐఐసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బాలమల్లు, సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేశ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, 26వ వార్డు,శంభీపూర్‌లో శుక్రవారం సొంత నిధులతో నూతనంగా నిర్మిస్తున్న పెద్దమ్మ గుడి ఆలయ నిర్మాణ పనులకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత,కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ శంకుస్థాపన చేశారు. అనంతరం వార్డులోని నూతనంగా నిర్మించబోయే కమాన్, బీరప్ప ఆలయం వద్ద నిర్మించనున్న ఆలయ మెట్ల నిర్మాణ పనులను సైతం ప్రారంభించారు. కార్యక్రమంలో 24వ వార్డు కౌన్సిలర్ అర్కల అనంతస్వామి ముదిరాజ్, 24వ వార్డు ప్రెసిడెంట్ గండిగూడెం రమేశ్ ముదిరాజ్, కుర్మ సంఘం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. *– దుండిగల్, జనవరి 24*

ఎంఆర్‌పీఎస్ వేల గొంతులు

లక్ష డప్పుల మహాప్రదర్శనను విజయవంతం చేద్దాం

గాజులరామారం చౌరస్తాలో డప్పుల ప్రదర్శన నిర్వహిస్తున్న ఎంఆర్‌పీఎస్ నేతలు

దుండిగల్, జనవరి 24: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలంలోని గాజులరామారం చౌరస్తాలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎంఆర్‌పీఎస్) సీనియర్ నాయకులు ఇందూరం తిరుపతి మాదిగ ఆధ్వర్యంలో డప్పుల ప్రదర్శన,గాజులరామారం మాదిగ బస్తీలలో తిరిగి ప్రచారం చేశారు. ముఖ్య అతిథిగా బీసీ కవులు, కళాకారులు, మేధావులు, ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ దరువు అంజన్న, రాష్ట్ర డప్పు కళాకారుల సంఘం అధ్యక్షులు మేకల నరసింహ మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను తక్షణమే అమలు చేయాలని కోరుతూ మందకృష్ణ మాదిగ ఫిబ్రవరి 7న తలపెట్టిన వెయ్యి గొంతులు, లక్ష డప్పుల దండోరా సాంస్కృతిక మహా ప్రదర్శన కార్యక్రమానికి మాదిగలు, ఉపకులాల మేధావులు, సబ్బండవర్గాల ప్రజలు పోరాటానికి సంకకు డప్పు వేసుకుని హైదరాబాద్‌కు రావాలని దురవు అంజన్న అన్నారు. కార్యక్రమంలో మహాజన వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కో–కన్వీనర్ డప్పు రామస్వామి, మేడ్చల్‌జిల్లా ఎంజేజేఎఫ్ కన్వీనర్ జోగు వెంకట్, దళిత సంఘాల ఐక్య వేదిక చైర్మన్ బుదల విజయ్ భాస్కర్ మాదిగ, దుండిగల్ దళిత సంఘాల ఐక్య వేదిక చైర్మన్ దుడ్డు రాహుల్ మాదిగ, మంచింటి ఆంజనేయులు, సిలువేరు శ్రీనివాస్ మాదిగ, బి.రవి మాదిగ, మేకల నర్సింహ, రసమళ్ల యాదగిరి మాదిగ, ముత్యపాగ లక్ష్మణ్, ముత్యపాగా శ్రీశైలం మాదిగ,తలారి చైతన్య మాదిగ, తోకల చిరంజీవి, సిరిపెల్లి రమేశ్ పాల్గొన్నారు.

ఆర్టీసీ డ్రైవర్లకు సత్కారం

కూకట్‌పల్లి డిపోలో డ్రైవర్స్‌డేకు హాజరైన కూకట్‌పల్లి ట్రాఫిక్ సీఐ శేఖర్, డిపో మేనేజర్ హరి

బాలానగర్, జనవరి 24: కూకట్‌పల్లి డిపోలో డ్రైవర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం కూకట్‌పల్లి డిపోలో నిర్వహించిన డ్రైవర్స్ డేకు కూకట్‌పల్లి ట్రాఫిక్ సీఐ శేఖర్, డిపో మేనేజర్ డి.హరి అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత, ఎంఎఫ్ రాజేశ్వరీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రమాద రహిత డ్రైవర్లు బాబు, కరీముద్దీన్, ఇలియాస్‌లకు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. బస్ డ్రైవర్లకు డీఎం హరి పూలమొక్క అందజేసి డైవర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ ఖ్యాతి, ఆదాయం పెంచడంలో డ్రైవర్ల పాత్ర కీలకం అన్నారు. డ్రైవర్లు బస్సులను క్షేమంగా సురక్షితంగా నడిపి ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చడంలో ప్రధాన భూమిక పోషిస్తారన్నారు. బస్సులను సురక్షితంగా నడిపించడం వలన ప్రయాణికులకు భరోసా ఏర్పడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైట్ నోయిస్ అకాడమీ వార్షిక వేడుకలు

కొండాపూర్, జనవరి 24:అభివృద్ధి చెందుతున్న ప్రపంచంలో మేటిగా నిలిచేలా విద్యార్థులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా వైట్ నోయిస్ అకాడమీ ముందుకు సాగుతుందని సంస్థ సీఈఓ వినాయక్ తెలిపారు. సంస్థ 10వ వార్షికోత్సవాన్ని శుక్రవారం నానక్‌రామ్‌గూడలోని సంస్థ కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.